విషయము నెం. 114 :

రి.క.నెం.673/85-ఎఫ్3.

విషయము :- స్థల వినియోగ మార్పు - విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థలో వగార్డెన్స్, సర్వే నెం 2/2లో హిందూస్థాన్ షిప్‌యార్డు, విశాఖపట్నం వారిచే హెచ్.ఎస్.డి.అవుట్‌లెట్‌నుఇన్‌స్టాల్ చేయుటకు స్థల వినియోగ మార్పును లోవవేలి నుండి కర్మాగారపు స్థల వినియోగ మార్పునకు ఆమోదము గురించి.

:- :

విశాఖపట్నం జిల్లాకలెక్టరు వారు తమ లేఖ రి.క.నెం. 1276/85-సి6, తే 06-06-1985న, హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్, విశాఖపట్నం వారు సర్వే నెం.2/2 లోవగార్డెన్స్, విశాఖపట్నం నందు హెచ్.ఎస్.డి. కన్స్యూమర్ తో ఔట్‌లెట్ ఇన్‌స్టాల్ చేయుటకు పెట్టిన దరఖాస్తును మరియు ప్లానులను నగరాభివృద్ధి సంస్థకు పంపించుతూ హెచ్.ఎస్.డి.ఔట్‌లెట్ ను ఇన్‌స్టాల్ చేయుటకు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ యీయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థను కోరిరి.

పై విషయము క్షుణ్ణముగా పరిశీలించి కనుగొనినదేమనగా సర్వే నెం 2/2, లోవగార్డెన్‌లో హెచ్.ఎస్.డి.ఔట్‌లెట్ ఇన్‌స్టాల్ చేయదలచిన స్థలము మాస్టరు ప్లాన్ ప్రకారము కొత్త ఇండస్ట్రియల్ ఏరియాలో పోయినది. హిందూస్థాన్ షిప్‌యార్డు వారిని ఈ స్థలంగురించి విచారించగా మొత్తం లోవా గార్డెన్‌లోని స్థలం అంతయు వారి అధీనంలోనే వున్నదని తెలియజేసినారు. మొత్తం లోవాగార్డెన్ లోని స్థలం కొలతలతో కూడిన సర్వే స్కెచ్ అందుబాటులో లేని కారణమున సరిహద్దుల పట్టిక తయారుచేయుటకు వీలు కాలేదు. ఈ ఇన్‌స్టిలేషన్ యొక్క అవసరముల దృష్ట్యా ఈ ఆఫీసు ప్రొసీడింగ్సులో ఈ ఔట్‌లెట్‌ను ఇన్‌స్టాల్‌చేయుటకు నో అబ్జక్షన్‌సర్టిఫికేట్‌ను, ప్రభుత్వం వారిచే స్థల వినియోగ మార్పు ఆమోదము పొందే షరతుపై అభివృద్ధి క్రమబద్ధీకరణ మండలి/నగరాభివృద్ధి సంస్థ ఆమోదంలు పొందకముందే ఈ ఆఫీసు ప్రొసీడింగు రి.క.నెం.673/85-ఎఫ్1, తే 07-11-1985న నో అబ్జక్షన్ సర్టిఫికేట్‌ను యిచ్చు. హిందూస్థాన్ షిప్‌యార్డు వారిని స్థల వినియోగ మార్పునకు సరిహద్దు పట్టిక తయారుచేయుటకు లోవాగార్డెన్ మొత్తం స్థలమునకు కొలతలతో కూడిన సర్వే స్కెచ్ ను పంపవలసినదని తెలియచేయవలసినదిగా విశాఖపట్నం, కలెక్టరుగారిని కోరడమైనది. పరిపాలనాధికారి, హిందూస్థాన్ షిప్‌యార్డు, విశాఖపట్నం వారు లేఖ తే 24-04-1986దీన సర్వే మ్యాప్‌ను పంపిరి. వీరు హెచ్.ఎస్.డి. ఔట్‌లేటును యింతకు పూర్వమే ఇన్‌స్టాల్ చేసిరి. లోవాగార్డెన్‌లోని మొత్తం స్థలంనకు స్థల వినియోగ మార్పునకు సరిహద్దుల పట్టికతయారుచేసి అనుబంధముగా జతపర్చడమైనది.

యింకావుంది.

19

- 2 -

పై పరిస్థితుల దృష్ట్యా అభివృద్ధి క్రమబద్ధీకరణ మండలి/నగరాభివృద్ధి సంస్థయొక్క ఆమోదము తీసుకొనక ముందే అప్పటి ఉపాధ్యక్షులవారు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసిన చర్యను ఖరారు చేయవలసినదిగా కోరుచున్నది. మరియు స్థల వినియోగ మార్పును లోహా వ్యాలీ నుండి కర్మాగార ఉపయోగమునకు (ఎకు1 నుండి ఎకు21 వరకు) ప్లానులో చూపించిన విధముగా ఆమోదమునకు ప్రభుత్వమునకు రికమెండు చేయవలసినదిగా కోరుచున్నది.

114. [illegible]